# ముడత పేజీ

ఇంతింత • మరికొంత



@

చంద్రలత

# మడత పేజీ

చంద్రలత

ప్రభవ

***Madata Pejee***

⁕

The Folded Page

⁕

A Collection of blog posts in Telugu

by

**Chandra Latha**

⁕

**Fiction** and **Non - Fiction**

Copyright © Writer

All rights reserved

First Published **August 2010**

***Prabhava Publications, Nellore.***

PIN NO: 904838 Catagory No: 5 Publication No: 10

**ISBN 978-81-904838-9-6**

**Madata Pejee: Blog Posts, http://chandralata.blogspot.com**

Coverpage Concept, *Photo & other photos:* Author

*Author photo: Aakash*

Cover Design: **N. Bujji Babu**

Typeset and Printed at : **Kala Jyothi Process Pvt. Ltd.**, Hyderabad.

Copies are available at:
**Prabhava Publications**, 16-2-157, Pogathota, Nellore - 524001
Ph: (0861) 2333767, 2323167
Email: prabhava.books@gmail.com

And **All leading Book Stores**

Paper Back **Rs. 125/-**

తెలుగును పదిలపరచడానికి ఆధునిక సాంకేతికజ్ఞానం ఒక బలమైన మాధ్యమం ఎలా కాగలదో తెలియపరిచి – నా సంశయాలను సందేహాలను సహనంతో వివరించి చెప్పిన శ్రీయుత **కన్నెగంటి రామారావు**, **కొలిచాల సురేష్**, 'కొత్తపాళి' **నారాయణస్వామి** గార్లకు

నమస్కారాలు

❖

తెలుగు బ్లాగు రచనలకు సమాహారవేదికలుగా వ్యవహరిస్తూ, వాటిలో

'మడతపేజీ'ని కూడా ఒక భాగంగా స్వీకరించిన

**కూడలి**, **జల్లెడ**, **హారం**, **మాలిక** – నిర్వాహకులకు,

అంతర్జాల తెలుగు బృందాలలో మడతపేజీకి చోటిచ్చి, వెన్నుతట్టిన,

**e-తెలుగు**, **తెలుగుబ్లాగ్.కాం** మరియు **ప్రమదావనం** – నిర్వాహకులకు,

ఇందులోని కొన్ని రచనలను అచ్చేసి ప్రోత్సహించిన **'పుస్తకం.నెట్'** నిర్వాహకులకు,

వందనాలు

❖

తెలుగు అక్షరాలను తెరకెక్కించడంలో సులువైన సాంకేతిక సాధనంగా

అంది వచ్చిన **"లేఖిని"** నిర్వాహకులకు – కృతజ్ఞతలు

❖

**కళాజ్యోతి** ఆర్టిస్ట్ శ్రీ **బుజ్జిబాబు** గారికి, **రాణి** గారికి, కళాజ్యోతి బృందానికి –

ధన్యవాదాలు

❖

నిపుణులెందరో పరిపరివిధాలుగా పదేపదే చెప్పినా – మొదలు పెట్టడానికి –

తటపటాయిస్తున్న తరుణంలో, "ఎప్పుడో ఒకప్పుడు ఆరంభించవలసిందేనని, అది

ఇప్పుడేనని" గట్టిగా పట్టుబట్టి, తను బడికి వెళుతూ...

ఈ "మడతపేజీ"ని నాకు హోంవర్క్ గా ఇచ్చి వెళ్ళిన...

**ఆకాశ్**కు అభిమానాలు.

*పాఠకులకు నమస్కారం.*

తెలుగు బ్లాగు రచనలు అంతర్జాలంలో అనతికాలంగా ప్రాచుర్యంలోకి వచ్చినప్పటికీ, నాకు వివరంగా తెలియవచ్చింది, డెట్రాయిట్ తెలుగు లిటరరీ క్లబ్ వారి దశమ వార్షికోత్సవ సభలలో.

మన భాష మనుగడ సందిగ్ధావస్థకు చేరుకొంటున్న దశలో – మన భాషను పదిలపరుచుకోవడానికి ప్రమాదసూచిక ఎగరవేసి – దిగాలుగా చూస్తున్నాం. తోచిన ప్రయత్నాలు చేస్తున్నాం.

ఆ దిశగా దీక్షాబద్ధులై ప్రత్యక్షంగాను పరోక్షంగానూ కృషి చేస్తూ – తెలుగును పలుకాలాలు పచ్చగా ఉంచేందుకు నడుం బిగించారు కొందరు.

క్రియాదక్షతతో భవిష్యత్ ప్రణాళికతో పాటు – అందుబాటులోగల ఆధునిక సాంకేతిక జ్ఞానాన్నంతా ప్రోది చేసుకొని – అక్షరానికి రక్షణ కవచాన్ని తీర్చిదిద్దే ప్రయత్నం ఎనభై దశకంలోనే ఆరంభమయింది. సాంకేతిక పరిజ్ఞానంతో పాటు ఈ ప్రయత్నాలు విస్తరిస్తూ వచ్చాయి. బహుళ ప్రచారంలోకి రావడానికి సమయం పట్టింది. ఇంకా పడుతుంది.

ఏ ఆంగ్లభాష వాడుక తెలుగు ప్రాచుర్యాన్ని మరుగున పడేట్టు చేస్తోందని విచారిస్తున్నామో– ఏ కంప్యూటర్లయితే అచ్చు పుస్తకాల నుంచీ సమస్త సృజన వ్యవహారాన్ని దూరం చేసి, కుర్చీలో కట్టి పడేస్తున్నాయని వాపోతున్నామో, ఏ అంతర్జాలం మాయాజలంలో పడి పిల్లలు పెద్దలు కొట్టుకుపోతున్నారని చింతిస్తున్నామో,

ఆ ఆంగ్లాన్ని సాధనంగా మలుచుకొని – ఆ కంప్యూటర్లను వేదికగా తీర్చిదిద్దుకొని – ఆ అంతర్జాలాన్నే మాధ్యమంగా చేసుకొని – మన భాష మనుగడకు పలువురు చేస్తున్న నిబద్ధ కృషికి – ఒక సృజనాత్మక ప్రకటన బ్లాగ్ ప్రపంచం.

తలకు పుట్టెడు ఆలోచనలు. ఎవరికి వారికి కావలసినన్ని బ్లాగులు.

ఎవరి బ్లాగు వారికో స్వంత పత్రికలాంటిది. రచయితే సంపాదకుడు, రూపకర్త, సంధానకర్త, ప్రచురణకర్త. భావప్రకటనలోనూ ప్రచురణలోనూ బోలెడంత స్వేచ్ఛ, వెలుసుబాటు. స్వేచ్ఛ రెండువైపులా పదునున్న కత్తిలాంటిది కదా?

వారి వారి ఆగ్రహావేశాలను వెళ్ళగక్కడానికి బ్లాగ్లోకం వేదికలా మారిపోవడమూ సహజమే. అప్పుడప్పుడూ అవి అదుపుతప్పి, బ్లాగ్లోకం అల్లకల్లోలమవడమూ మామూలే.

త్వరలోనే, వ్యక్తిగత దూషణలకు భూషణలకు మించిన ఒక బలమైన ప్రజాస్వామ్యమాధ్యమంలా బ్లాగ్లోకం పరిణితి చెందుతుందని ఆశించవచ్చును. ఆ పరిణామ క్రమంలో, పాఠకుల పాత్ర ప్రముఖమైనదని విజ్ఞులు గ్రహించగలరు.

నానాటికీ తెలుగునోట కంప్యూటర్ కబుర్లు వినబడుతున్నా – తెలుగువారి జీవితంలో అంతర్జాలం ఓ భాగమైనట్లు కనబడుతున్నా, అదింకా పరిమిత విద్యావంతుల వ్యవహారమేనన్నది వాస్తవం.

అటూఇటూగా అరవైశాతం అక్షరాస్యులున్న ఆంధ్రదేశాన, ఆంగ్ల పరిజ్ఞానం ఉన్నవారు ఎందరన్నది అటుంచి, కంప్యూటర్ అందుబాటులో ఉన్నవారెందరన్నది ఒక ప్రశ్న.

కంప్యూటర్ అందుబాటులో ఉన్నా, వాడదలచుకొన్న సమయానికి కరెంట్ ఉండాలి. కరెంట్ ఉన్నప్పుడు ఇంటర్నెట్ కనెక్షన్ దొరకాలి. తెర మీదున్నవి చదివే వరకన్నా, అక్షరాలను తెరకెక్కించే వరకన్నా ఆ కనెక్షన్ నిలిచి ఉండాలి! అంతేకాదు. తెరమీద త్రిభుజాలు, చదరాలు, నక్షత్రాలు ప్రత్యక్షమై, పలకరించకుండా – అచ్చతెలుగు అక్షరాలు అచ్చవ్వాలి!

దానాదీనా బోలెడంత భాషాభిమానంతో పాటు, కాస్త సాంకేతిక జ్ఞానం కావాలి, ఆపై సాంకేతిక నిపుణుల సాయం కావాలి.

మనదేశంలో ఉన్న డెబ్భైశాతం నిరక్షరాస్యులు నివసిస్తున్న ఆరు రాష్ట్రాల్లో మనది ఒకటి. అయినా, కంప్యూటర్ స్పృహలో మనం ముందున్నామన్నది నిజం.

స్వయంగానో, అరువుగానో, ఇతరత్రానో కంప్యూటర్ వాడకం పెరుగుతున్నా, అంతర్జాలంలో మునిగి తేలుతున్నా – అందులోనూ తెలుగుభాషను వాడడం తక్కువే.

అంతర్జాలంలోనూ, ఇతర దైనందిన వ్యవహారాల్లోనూ లిఖిత భాషగా తెలుగు వాడకం ముమ్మరం జేసి – తెలుగును ఒక ప్రపంచవ్యాప్త భాషగా విస్తృతపరిచి – తెలుగును పదిలపరిచేందుకు ఉద్యమస్ఫూర్తితో పలువురు చేస్తున్న కృషికి –

నేను సైతం సవినయంగా ఒక అక్షరం చేరుస్తున్నాను.

ఏది ఏమైనా, పుస్తకం పుస్తకమే. అందుకే ఈ చిన్న రచనలను అచ్చువేసే సాహసం చేస్తున్నాను.

ఈ రచనలు వివిధ అంశాలపై – అప్పటికప్పుడు తోచిన ఆలోచనలు, కలిగిన స్పందనలు, కొన్ని జ్ఞాపకాలు – మరికొన్ని అభిప్రాయాలు. అనుకున్న తడువే అచ్చువేసుకొనే అవకాశం ఉంది కనుక, అర్థరాత్రైనా అపరాత్రైనా – తెరకెక్కించిన తక్షణ రచనలు.

"మదతపేజీ" పాఠకుల ప్రతిస్పందనల ద్వారా – ఎన్నో కొత్తవిషయాలు నేర్చుకోగలిగాను. సమాచారం సేకరించగలిగాను.

మా పల్లె మునకేసినప్పుడు, 'జంకాయ' వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాల సేకరణ చేసినప్పుడు, కొత్త టీకాలు వికటించినపుడు, జీవసాంకేతిక శాస్త్ర పరిమితుల చట్టాన్ని ప్రకటించినపుడు – మదతపేజీ పాఠకులు విమర్శనాత్మక ఆలోచనలను పంచుకున్నారు. వారికి ధన్యవాదాలు.

నాకున్న e-జ్ఞానం అంతంత మాత్రమే. e-రచనల విషయంలో నా పరిమితులను పాఠకులు గ్రహించి మన్నించ మనవి.

మీ అభిప్రాయాల కొరకు, మరొకమారు, వినమ్రంగా...

15 ఆగస్ట్, 2010

'ప్రభవ'

*ధన్యవాదాలతో*

**చంద్రలత**

**దారేది**

దారిద్య రేఖకు దిగువ


* 9 పర్సుకొద్దీ పసిడి జడ
* 10 ఆకేసి.. బువ్వేసి.. పప్పేసి..
* 12 ఊరకుండక ఉద్యోగానికి పోతే
* 14 గడపలలో కెల్ల...
* 16 ప్రముఖం
* 17 ములుకు
* 18 పల్లె మునకేసింది
* 20 తక్షణ సాయం : ఒక మనవి
* 21 ఆపన్నులను కలిసాక
* 23 బట్టలోయ్ బట్టలు...!
* 26 అట్లబోయి
* 28 ఆ పుస్తకమైనా e-పుస్తకమైనా
* 31 బోలో స్వతంత్ర భారత్‌కీ...


**వారెవా..!**


* 36 వారెవా..!!!
* 37 చాలు చాలు
* 38 మూడు తొమ్మిదుల
* 39 కొంగలలోకెల్ల
* 41 పట్టులంగా పిప్పరమెంట్లు
* 44 ఘనా ఘన సుందరా
* 47 ఏమో... అదేమో... మరేనేమో!
* 48 పరీక్షలండీ బాబూ... పరీక్షలు!
* 50 ఆకటి వేళల
* 53 విడివడ్డ పురికొస ముడి
* 56 వేలిముద్దరకు వేవేలజేజే
* 60 తడిచిన మొగ్గల్లా
* 61 హా ...చ్చ్ ...సారీ సారీ...!
* 64 అటెన్షన్ ప్లీజ్!


**గల్పిక**


* 67 గోడ మీద బొమ్మ
* 69 కథ రాకడ

**పిల్లలు**

* 71 అయ్యలారా... అమ్మలారా...
* 73 బడిలో ఏముంది?
* 75 అమ్మానాన్నలుగా
* 77 ఎక్కడ పిల్లలు అక్కడే... గప్ చుప్...!
* 80 పిల్లవాండ్లకు చాలు
* 82 బడికెళ్ళాలి... భలే... భలే!
* 83 ఉచితము మరియు నిర్బంధము
* 84 అల్లిబిల్లి రచనలు

**నవల**

* 86 ఆ గుప్పిటలో
* 88 ఇది మొదలు కాదు.
* 91 నవల అంటే?
* 94 నవల మనుగడ
* 96 చరిత్ర, ఒక కల్పన
* 98 ఉల్లి పొరలు పొరలుగా

**బాట**

* 101 వెయ్యిన్ని ఎనభైనాలుగు
* 103 గోధుమతాతయ్యకు గోరంత
* 105 మామూలుగా మనం
* 108 అదుగో వారు...!
* 110 అన్నీ అక్కడే ఆరంభమయాయిశ !
* 112 మంచి పిల్లల పుస్తకం

**మాట**

* 114 మానవ ప్రగతి ÷ మహిళ. ప్రకృతి
* 123 సొంపు సొబగు
* 132 పిల్లలు పుస్తకాలు
* 137 చదువు ఎలా ఉండాలి?

**జంకాయ**

* 141 వగలమారి వంకాయ
* 143 వజ్రమంటి వంకాయ
* 147 మత్తిగుళ్ళ మహాప్రసాదం
* 149 మీరు ఏమి చేయగలరు?
* 151 అన్నానే అనుకోండి
* 152 Only వంకాయ No బిటి
* 152 కటకటా



దారేది

# పర్సుకొద్దీ పసిడి జడ

July 12, 2009

ఇప్పుడు వినడానికి విడ్డూరంగా ఉండదేమో కానీ, రెండు మూడేళ్ళ నాటి మాట. ఒక్కసారిగా తెలుగు నాట ఏ పందిట్లో చూసినా పసిడిజడల మిల మిలలు. నోరెళ్ళబెట్టామంటే నమ్మండి!

సరిగ్గా రెండా మూడా లేదా నాలుగా అని నిలదీస్తే.. గబుక్కున చెప్పలేము. బెత్తెడుజడా జానెడుజడా లేదా జానాబెత్తెడు జడా.. అంటే మాత్రం చటుక్కున చెప్పొచ్చు.

మీ అమ్మాయి ఈకలా జుట్టు కత్తిరించుకున్నా దిగుల్లేదు. మీ ఆవిడ లేజర్‌కట్ చేయించుకొన్నా ఫరవా లేదు. పిన్నుల్తో అతికించ వచ్చు. కొక్కేలతో తగిలించవచ్చు. ఏ గులాబీనో ముడిచి.. కనకాంబరాలో.. మల్లెల్లో..ఓ మెలిక వేయచ్చు.

ఒట్టి బంగారం... రాళ్ళూరవ్వలూ... కెంపులు పచ్చలు.. ముత్యాలు పగడాలు.. పర్సు కొద్దీ పసిడిజడ. అవును మరి. అది అలాంటి ఇలాంటి ఆభరణం కాదు కదా.. తలకెక్కినది..!

“ఇదెక్కడి చోద్యమమ్మా.. మా కాలాన చిన్నం[1] బంగారం ఎరుగుదుమూ..అయినా మేమిట్టాంటి ఇద్దూరాలు ఇన్నామా కన్నామా.. పిదపకాలం పిదప కాలమనీ” పున్నమ్మ అదుగో బుగ్గలు నొక్కుకొంటోంది.

“ముదవనింకే ఆయమ్మకే ముంతంత కొప్పున్నట్లు.. ఓ యబ్బ.. ఆ వొచ్చులమ్మది వొగులు మారి వొయ్యారం..!”.. రాగవ్వ మూతి తిప్పుతోంది.

ఒక పక్క పొయ్యికెక్కించను ఉప్పు పప్పు కొనలేక విలవిలాడుతుంటే మరీ ఇంత విలాసమా..! ష్..!!! గట్టిగా అనకండి !! విని పోగలరు...!

భూములా తేలిపోయే.. సాఫ్ట్‌వేరా హార్దయిపోయే... అమెరికానా ఆర్థిక మాంద్యాన ఈదులాడుతుండే... వద్దంటే వళ్ళో వచ్చి పడుతున్న డబ్బూదస్కం జడన ముడేయక ఎట్లా చెప్పండీ?

పసిడి కొండెక్కితే జడ తలకెక్కదా ?

ఆ మాత్రం అర్థం చేసుకోవాలి మీరు..!

తాజాకలం: పున్నమ్మ,[2] రాగవ్వ[3] లెవరో పాఠకులు గ్రహింతురు గాక..!

*

1. ఒక గ్రాము, 2. రేగడి విత్తుల పాత్ర, 3. దృశ్యాదృశ్యంలోని పాత్ర

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=62**